# ప్రజా ప్రశ్న

తెలుగు దినపత్రిక



**తిరుపతి నెల్లూరు**



ఆదివారం 29 అక్టోబర్ 2023 పేజీలు : 6




## చంద్రగ్రహణం... ఎఫెక్ట్!

- మూతపడ్డ ఆలయాలు..
- మహా సంప్రోక్షణ అనంతరం తెరుచుకోనున్న దేవాలయాలు

2



# టీడీపీ ప్రభంజనం తప్పదా!

- కలిసిసొచ్చేలా..సింపతి వేవ్
- నిస్తేజంగా మారిన టీడీపీ శ్రేణులకు నైతిక స్థైర్యం!
- సానుభూతిని రగిలించిన "నిజం గెలవాలి" యాత్ర
- డీలా పడిపోయిన వర్గాల్లో కొంతవరకు ధీమా
- భువనేశ్వరి యాత్ర పార్టీ వర్గాలకు ఊపు
- విజయవంతంగా 'నిజం గెలవాలి' యాత్ర
- విజయవంతమైతే "టీడీపీ ప్రభంజనం" ఖాయమంటున్న విశ్లేషకులు

### వైసీపీలో భయం భయం

## ఎన్నికల్లోనూ వైసీపీకి షాక్ తప్పదా..?

భువనేశ్వరి ఓదార్పు యాత్రపై ప్రశంసల వెల్లువ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి అంటూ తిరుపతి జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన యాత్ర.. రాబోయే ఎన్నికలకు సానుభూతిని కూడగట్టెందుకు ఉపకరించింది. మరోవైపు చంద్రబాబు అరెస్టుతో నిస్తేజంగా మారిన పార్టీ వర్గాలకు ఊపు నిచ్చింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్కిల్ స్కాం ఆరోపణలతో అరెస్టు అయి దాదాపు 50 రోజులుగా చంద్రబాబు పార్టీ శ్రేణులకు దూరం అవడంతో తెలుగుదేశం పార్టీలో ఓ రకమైన స్తబ్దత నెలకొంది. ఆయనపై కోర్టులో కేసులు సాగుతున్న తీరు చూస్తున్న ప్రజలకు కూడా ఇది ఇప్పుడప్పుడే తేలే వ్యవహారం కాదని అర్థమైంది. దీంతో పార్టీని ప్రజలకు దగ్గర చేసేందుకు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజల మధ్యకు వెళ్లేందుకు నిర్ణయించుకొన్నారు. పనిలో పనిగా జిల్లాలలోని పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆమె ముఖాముఖీ సమావేశమై తదుపరి కార్యాచరణ గురించి చర్చించారు. టీడీపీ గౌరవాధ్యక్షురాలిగా నారా భువనేశ్వరి పేరుని పలువురు పార్టీ సీనియర్లు ప్రతిపాదిస్తున్నారు. ఆమె గౌరవాధ్యక్షురాలిగా వుంటే, సింపతీ వేవ్ పని చేస్తుందని పార్టీ శ్రేణులు నమ్ముతున్నారు.

తిరుపతి బ్యూరో, ప్రతినిధి (ప్రజా ప్రశ్న న్యూస్)

2





## సైకో పాలనకు... తెరదించుదాం

2




### వైసీపీ అరాచకాలను ఎండగడదాం.. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

చంద్రబాబు నాయుడును ఎక్కువ కాలం జైల్లో ఉంచి టీడీపీ నిర్వీర్యం చేయాలనే ఆలోచనతో వైసీపీ ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. చంద్రబాబును ప్రభుత్వం కుట్ర పూరితంగా అరెస్టు చేసి హింసించటం. దుర్మార్గం అన్నారు. చట్టాల్లోని లోపాలను అడ్డు పెట్టుకొని ప్రభుత్వ న్యాయవాదుల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. వ్యవస్థలన్నింటినీ జేబు సంస్థలుగా వాడుకుంటూ కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. నారా భువనేశ్వరి నిజం గెలవాలని కార్యక్రమం నిర్వహిస్తుంటే చేతగాని. వైసీపీ అరాచకాలను ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రతిపక్ష నాయకు లను వేధించడమే లక్ష్యంగా అధికార వైసీపీ పాలన సాగిస్తున్నదని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లి జగన్ రెడ్డి ప్రభుత్వ తీరును వివవరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. సైకోను గద్దె దించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు కృషి చేయాలన్నారు.

## కావలిలో దారుణం!

- బస్సు హారన్ మోగించారని ఆర్టీసీ డ్రైవర్పై మూకుమ్మడిగా దాడి
- హారన్ కొట్టాడని ఆర్టీసీ డ్రైవర్‌పై మూక దాడి
- నిందితుల్లో వైసీపీ నేత ఉన్నాడన్న బాధితుడు
- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

3



ప్రజాప్రశ్న ఆదివారం 29 అక్టోబర్ 2023

# టీడీపీ ప్రభంజనం తప్పదా

**తిరుపతి బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రబాబు అరెస్ట్ వేళ..ఆవేదనతో మరణించిన అభిమానుల కుటుంబాల్ని పరామర్శించడం ద్వారా వారిలో నైతిక స్థైర్యాన్ని పెంచడం అనే వ్యూహంతో పాటు.. పార్టీ కార్యక్రమాలు వేగవంతం చేసి ప్రజలకు చేరువ కావాలనే అభిప్రాయంతో ఆమె ఈ పర్యటనలు చేస్తుందని తెలుస్తోంది. నిజానికి చంద్రబాబు అరెస్ట్ తర్వాత నారా బ్రాహ్మణి టీడీపీ పార్టీలో కీ రోల్ పోషిస్తుందని ప్రచారం జోరుగా సాగింది. కానీ తాజాగా.. ఆమెకు బదులుగా భువనేశ్వరితో 'నిజం గెలవాలి' కార్యక్రమాన్ని రూపొందించడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ నిర్ణయం వెనకాల కారణం మాత్రం బలంగా ఉన్నట్టు తెలుస్తుంది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో బ్రాహ్మణిని తొందరపాటుతో పార్టీలోకి లాగకుండా, నారా భువనేశ్వరిని ఇందులోకీ తీసుకొచ్చారు. పైగా ఆమెకు ఎన్టీఆర్ కుమార్తె అన్న సెంటిమెంట్‌తో పాటు చంద్రబాబు సతీమణిగా ప్రజల్లోకి వెళ్లేందుకు మరింత కష్టపడేందుకు వీలు కలుగుతుందనే వ్యూహంతో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది. అంతకీ అవసరమైతే బ్రాహ్మణి సేవలు కూడా వినియోగించుకోవాలని చూస్తుంది పార్టీ. భువనేశ్వరి వాగ్ధాటికి తోడు, చంద్రబాబు సతీమణిగా ఆమె పట్ల సానుభూతి ఉండటంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించి ప్రజల్లోకి వెళ్ళేందుకు నిర్ణయించుకున్నారు. ఈ యాత్ర జోన్ కు ఒకటి చొప్పున ఐదు జోన్లలో నిర్వహించే సభల్లో భువనేశ్వరి పాల్గొనబోతున్నారు.

## టీడీపీ ప్రభంజనం తప్పదా?

మరోవైపు లోకేశ్ కూడా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావిస్తున్నారు. నిజానికి భువనేశ్వరి ఎప్పుడో జనంలోకి వెళ్లేవారు కానీ చంద్రబాబు కేసుల్లో నిర్ణయం కోసం వేచి చూశారు. అయితే ఇది ఎప్పటికప్పుడు వాయిదా పడుతుండటంతో భువనేశ్వరి జనాల్లోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. పైగా ఎన్నికలకు పెద్దగా సమయం కూడా లేకపోవడంతో జనాల్లోకి వెళ్లేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నారు టీడీపీ సానుభూతిపరులు. అలాగే చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నారా లోకేశ్ చేత ప్రారంభించాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యక్రమాలు నిర్వహణ, సమీక్షపై నాలుగైదు రోజుల్లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగనుంది. చంద్రబాబుతో నేను కార్యక్రమం నిర్వహిస్తూనే ప్రజల సమస్యలపై పోరాటాలు, పార్టీ కార్యక్రమాల స్పీడ్ పెంచాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. నిజానికి ఇప్పటివరకు భువనేశ్వరి వ్యాపారాలు తప్ప ఆమె రాజకీయాల్లో క్రియాశీలకంగా లేదు. అలాంటి భువనేశ్వరి జనాల్లోకి వెళితే వారు ఆమెను గుండెకు హత్తుకోవడం ఖాయం. ఈ యాత్ర విజయవంతమైతే ఇక మీదట టీడీపీ ప్రభంజనం కొనసాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు.

## యాత్రకు సోషల్ మీడియా విస్తృత ప్రచారం


ఆ అంశానికి తెలుగుదేశం సోషియల్ మీడియా ప్రచారం కలిగించింది. బస్సు యాత్రలో భాగంగా తొలిరోజు చంద్రగిరి, రెండోరోజు తిరుపతి, మూడో రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో మహిళలతో ఏర్పాటు చేసిన సభల్లో ప్రసంగించారు. ప్రతి చోటా చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేశారని వివరిస్తూ ఆయన తొలి నుంచి ప్రజల కోసం పదే తాపత్రయం గురించి వివరించారు. చంద్రబాబు అరెస్టు తో తన కుటుంబం ఒక్కో చోట ఒక్కొక్కరు అయిన తీరును హృదయ విధారకంగా వివరించారు. తాను రాజకీయాలు మాట్లాడడానికి రాలేదంటూనే పనిలో పనిగా వై ఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన కు చరమ గీతం పలకాలనీ పిలుపునిచ్చారు. ఆ సభలలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు, నాయకురాళ్లు యధావిధిగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తూర్పార పట్టి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ని గెలిపించాల్సిన అవసరాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమాలకు జనసేన పార్టీ కూడా మద్దతు ప్రకటించింది. కొందరు నాయకులు ఆ సభల్లో పాల్గొని ప్రసంగించారు. సభల్లో కొందరు మహిళలతో అడిగించిన ప్రశ్నలకు భువనేశ్వరి ఇచ్చిన జవాబులు కూడా చంద్రబాబు అరెస్టు తమను ఎంత కలిచివేసిందో చాటి చెప్పడానికి ఉపకరించింది. ఇదికాక చంద్రబాబు అరెస్టు కారణంగా మరణించిన అభిమానుల కుటుంబాలను పరామర్శించి రూ 3 లక్షల చొప్పున పంపిణీ చేసారు. అన్నిటిని మించి నిజం నిగ్గుతేలి చంద్రబాబు త్వరలో విడుదల అయిపోతారని చెప్పడం ద్వారా పార్టీ వర్గాల్లో భువనేశ్వరి ధీమా ఇవ్వగలిగారు. ఈ అంశాల కోణంలో చూసినప్పుడు తిరుపతి జిల్లాలో ఈ రోజు ముగిసిన మూడురోజుల నిజం గెలవాలి బస్సు యాత్ర చంద్రబాబు అరెస్టు పై ఆయా ప్రాంతాల్లోని ప్రజలలో సానుభూతిని రగిలించడంలో విజయవంతం అయింది. మరో వైపు చంద్రబాబు అరెస్టుతో నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఆయన విడుదల పై అనుమానం తో డీలా పడిపోయిన పార్టీ వర్గాల్లో కొంత ధీమా పెంచడంలో యాత్ర సఫలమైంది.

## ప్రశంసలు అందుకుంటున్న టీడీపీ సాయం!

చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఏపీలో చావులన్నీ ఆయన ఖాతాలోకే వెళుతున్నాయి. అయితే టీడీపీని ఒక విషయంలో తప్పక మెచ్చుకోవాలి. టీడీపీ రాజకీయ ప్రయోజనాలో, మరొకటో జనానికి అవసరం లేదు. బాధితులకు ఆర్థికంగా ఊరట కలగడం సంతోషించాలి. చంద్రబాబు అరెస్ట్‌తో మనస్తాపం చెంది వందల సంఖ్యలో ఏపీ వ్యాప్తంగా మరణాలు సంభవించాయని టీడీపీ ప్రచారం చేస్తోంది. బాబు అరెస్ట్‌తో తీవ్ర మానసిక క్షోభకు గురై ప్రతి రోజూ ఐదారుగురికి తక్కువ కాకుండా ప్రాణాలు కోల్పోయినట్టు టీడీపీ అనుకూల మీడియా వార్తల్ని ప్రచురిస్తోంది. బాధిత కుటుంబాలను బాబు సతీమణి భువనేశ్వరి ఓదార్చి, తాము అండగా ఉన్నామనే భరోసా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.3 లక్షలు చొప్పున అందజేస్తున్నారు. ఒక రకంగా ఇది పెద్ద మొత్తమే. గతంలో వైఎస్సార్ ఆకస్మిక మరణాన్ని తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల్ని వైఎస్ జగన్ పరామర్శించారు. ఏకంగా ఆయన ఓదార్పు యాత్రనే చేపట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఒక్కో బాధిత కుటుంబానికి రూ.లక్ష చొప్పున అందజేశారు. పదేళ్ల క్రితం లక్ష రూపాయలంటే తక్కువేం కాదు. ఇప్పుడు రూపాయికి విలువ పడిపోయిన నేపథ్యంలో టీడీపీ రూ.3 లక్షలు అందజేయడం ప్రశంసలు అందుకుంటోంది. టీడీపీ ఖర్చుకు వెనుకాడలేదనే బాధిత కుటుంబాలకు అందజేస్తున్న సాయాన్ని చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. ఈ నేపథ్యంలో చావోరేవో అన్నట్టు సాగే ఎన్నికల్లో టీడీపీ ఏ విధంగా డబ్బు ఖర్చు పెడుతుందో అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. ఏది ఏమైనా ఏపీలో చావుల్ని కేవలం రాజకీయ స్వార్థం కోసం మాత్రమే వాడుకోకుండా, బాధిత కుటుంబాలకు అండగా నిలబడడం సంతోషకరం.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్..!

**తిరుపతి బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పాక్షిక చంద్రగ్రహణంతో నెల్లూరు, తిరుపతి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలు మూతపడ్డాయి. శనివారం సాయంత్రం నుండి అన్ని ఆలయాల తలుపులు మూసివేశారు. దాదాపు 8 గంటల పాటు ఆలయాల తలుపులు మూసి ఉంచనున్నారు. అలాగే ఆదివారం తెల్లవారు జాము నుంచి సంప్రోక్షణ అనంతరం ఆలయాలు తెరుచుకోనున్నాయి. ఇక, చంద్ర గ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేశారు. తిరిగి ఆదివారం వేకువజామున 3:15 గంటలకు ఆలయ తలుపులను అర్చకులు తెరవనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూసివేసామని ఉదయం ఆలయ తలుపులు తెరిచి శుద్ధి చేస్తామని తెలిపారు. సుప్రభాతం ఏకాంతంగా నిర్వహించి తోమాల, అర్చన సమయంలో భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నాని చెప్పారు. శనివారం 42 వేల మంది భక్తులకు దర్శనభాగ్యం కల్పించామని ఆలయ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. అలాగే, చంద్రగ్రహణం వల్ల స్వామి అమ్మవారి ఉభయ ఆలయాలు, పరివార ఆలయాలను బంద్ చేశారు. ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు అర్చకులు ఆలయ ద్వారాలు తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ చేయనున్నారు. ఉదయం 7 గంటల నుంచి భక్తులకు దర్శనానికి ఆర్జిత సేవలకు అనుమతించనున్నారు.



## సైకో పాలనకు తెరదించుదాం : మాజీ ఎమ్మెల్యే పాశం





**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకోపాలనను సాగనంపేందుకు ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాలని మాజీఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనా యించడమే కాకుండా వైసీపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నా రని, ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు ఏనాడు అవినీతికి పాల్పడలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కన్నా ఆరాచకం ఎక్కువైందని, అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలనలో సతమతమవుతున్నారని ఆ యన గుర్తు చేశారు. వైసీపీ నేతలు శవ రాజకీయాలకు పాల్పడుతు న్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు జైల్లో ఆరోగ్యం క్షీణిస్తున్నా వైద్య నివేదికలలో పూర్తి సమాచారం ఇవ్వకుండా ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు.బాబు నాయుడు ని అక్రమంగా రిమాండ్ కి పంపి ఈ సైకో ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తుందని.బాబుతో నేను డోర్ టూ డోర్ ప్రచారం కార్యక్రమంలో భాగంగా.చిట్టమూరు మండలం గుణపాటిపాలెం గ్రామం నందు చిట్టమూరు మండలపార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు మరియు స్థానికులతో కలసి ఇంటింటికి తిరుగుతూ “బాబు” అక్రమ అరెస్ట్ .గురించి ప్రజలకు వివరించిన. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ.కేవలం కక్ష పూరితంగా ఈ ప్రభుత్వం వ్యవహారిస్తుందని బాబుతో నేను ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నాం అని అన్నారు.ఈ గ్రామంలో గతంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ ఈ ప్రభుత్వం వచ్చి చేసినది ఏమి లేదు అని అన్నారు.ఇక్కడ ఉన్న వికలాంగునికి 2000వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు.ప్రతిపక్షం లేకుండా చేయాలని ఈ ప్రభుత్వం చూస్తుంది.అధి మీ తరం కాదని దాదాపుగా 70 లక్షల మందికి పైగా సభ్యత్వాలు కలిగివున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.మా నాయకుడు చేపట్టిన కార్యక్రమాలకు వస్తున్న ఆదరణ చూసి ఒడిపోతామని కావాలనే ఈ కేసు పెట్టి రిమాండ్ కు పంపారు.ఎన్ని కేసులు పెట్టిన మా నాయకుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారు, ఈ సైకో ప్రభుత్వానికి స్వస్తి పలుకుతారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,స్థానిక నాయకులు నరమాల అంకబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కలికిరి సుబ్రహ్మణ్యం,చిట్టమూరు టిఎన్ఎస్ఎఫ్ ముసులూరు రమేష్, గుణపాడు గ్రామపార్టీ అధ్యక్షులు గణపతి,ఐటీడీపి నియోజకవర్గ అధికారప్రతినిధి తూపిలి కస్తూరయ్య,నియోజకవర్గ టిడిపి కార్యదర్శి చిప్పల కస్తూరయ్య, పాల్గొన్నారు.

# దొంగ ఓట్లు నమోదు పైన గట్టి చర్యలు తీసుకోవాలి

- కొన్నిచోట్ల బిఎల్ఓలు సహకరించడం లేదు
- అధికారులు ఒత్తిడికి గురవుతున్నారు.
- ఫారమ్ 6 మరియు 7 ఎక్కడి నుంచి వస్తున్నాయో నిగ్గు తేల్చాలి
- ఫైనల్ ఓటరు జాబితాను నిష్పక్షపాతంగా తయారు చేయాలి



**తిరుపతి బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దొంగ ఓటర్ల నమోదు పైన గట్టి చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కులవర్తి నాని సతీమణి మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి నూతన ఆర్డీవో నిశాంత్ రెడ్డితో అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం లోని అన్నీ రాజకీయ పక్షాలతో తిరుపతి ఆర్డిఓ శనివారం తన కార్యాలయంలో ముసాయిదా ఓటర్ జాబితా పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి నియోజకవర్గం లో ఓటరు జాబితా పైన చోటు చేసుకున్న పలు విషయాలను ఆర్డిఓ కి విపులంగా తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కార్యాలయం నుంచి దొంగ ఓట్లు నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్నారని తెలిపారు అదేవిధంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించటం, ఒక కుటుంబంలోని ఓట్లను వివిధ పోలింగ్ కేంద్రాలకు గుర్తించలేని విధంగా మార్పు చేయటం చేశారని పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ ఆధారాలతో సహా ఎన్నికల అధికారులకు సమర్పించామని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బియల్ఓలు నిశితంగా ఓటరు జాబితాను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు జారీచేశారని,అయినా కొన్నిచోట్ల బి ఎల్ ఓ లు ఎమ్మెల్యే ఒత్తిడికి తలవొగ్గి ఓటరు జాబితా పరిశీలన తూతూ మంత్రంగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నిశితంగా పరిశీలిం చాలని బిఎల్ఓ లను ప్రశ్నించినందుకు తమపైన అక్రమ కేసులు కూడా బనాయించారని తెలియజేశారు. ఇప్పటికైనా తుది ఓటరు జాబితా తయా రీకి నిష్పక్షపాతంగా పనిచేసేటట్లు చూడాలని ఆర్డీవోను సుధా రెడ్డి కోరా రు. చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధికంగా ఫారం 6 మరియు 7 క్లై ములు రావటం జరుగుతున్నదని అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో కనిపె ట్టి తగు చేతులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఒత్తిడిలకు గు రి కాకుండా , నిజాయితీగా ఓటరు జాబితాను తయారు చేయాలని కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ శనివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి టీటీడీ జెఈవో వీరబ్రహ్మం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందించారు. అదేవిధంగా, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకున్న జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు టీటీడీ జెఈవో వీరబ్రహ్మం సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. డిఎ ల్వో వీర్రాజు, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లోకనాథం పాల్గొన్నారు.



# కావలిలో... దారుణం!

## ఆర్టీసీ డ్రైవర్‌పై మూకుమ్మడిగా దాడి

**కావలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై 14మంది మూకుమ్మడిగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఉదాంతాన్ని బస్సులోని ఓ ప్రయాణికుడు వీడియో తీస్తుండగా అతనిపైనా దాడికి పాల్పడి ఫోన్ లాక్కొని ధ్వంసం చేశారు. విజయవాడ డిపోకు చెందిన బస్సు కావలి నుంచి విజయవాడకు వెళ్తుంది. కావలిలోని ట్రంకురోడ్డులో బస్సు ముందున్న బైకును అడ్డు తీయాలని డ్రైవర్ రాంసింగ్ హారన్ మోగించారు. దీంతో బస్సు డ్రైవర్ తో ద్విచక్రదారుడు వాగ్వాదానికి దిగగా పోలీసులు వారికి సర్దిచెప్పి పంపించారు. తర్వాత ద్విచక్రదారుడు అతని స్నేహితులతో బస్సును వెంబడించి పట్టణ శివారులో బస్సును అడ్డుకొని డ్రైవర్ ను దుర్భాషలాడుతూ దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. డ్రైవర్ ను కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దారుణ ఘటన దృశ్యాలుసామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి.బెంగళూరు నుంచి విజయవాడ వస్తున్న ఆర్టీసీ బస్సు గురువారం సాయంత్రం కావలి నుంచి గమ్యస్థానానికి బయలుదేరింది. ట్రంకురోడ్డు మీదుగా వెళుతున్నప్పుడు ఓ ద్విచక్ర వాహనం రోడ్డుకు అడ్డుగా ఉండటంతో బస్సు డ్రైవరు బి.ఆర్ సింగ్ హారన్ మోగించారు. దాంతో ఆ వాహనదారుడు డ్రైవరుతో వాదనకు దిగాడు. ఆ సమయంలో వెనుకవైపు ఆగిన వాహనాలు హారన్ మోగించడం, అక్కడే ఉన్న ఒకటో పట్టణ పోలీసులు స్పందించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తర్వాత తన మిత్రులైన తదితరులకు సెల్‌ఫోన్ ద్వారా విషయం తెలిపాడు. మొత్తం 14 మంది. కారులో ఆర్టీసీ బస్సును వెంబడించి అడ్డుకున్నారు. డ్రైవరును కిందకి దించి విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డారు. ఇక్కడే చంపి పాతిపెడతాం.. ఎవరొస్తారో చూస్తామంటూ బెదిరింపులకు తెగబడ్డారు. ఆ సమయంలో అస్వస్థతకు గురై డ్రైవరు కిందపడినా.. వదిలిపెట్టలేదు. ఆ దారుణ ఘటనను చిత్రీకరిస్తున్న వారి ఫోన్లనూ లాక్కున్నారు.సమాచార మందుకున్నపోలీసులు సంఘటనా స్థ



లానికి చేరుకొని డ్రైవర్‌ను కావలి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో దేవరకొండ సుధీర్, శివారెడ్డి, మల్లి, విల్సన్, కిరణ్‌లతో పాటు మొత్తం పది మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కావలి డీఎస్పీ వెంకటరమణ తెలిపారు. డ్రైవరుపై దాడి చేసిన నిందితులపై ఇప్పటికే నేరారోపణలు ఉన్నాయని.సస్పెక్ట్ షీట్ తెరిచి ఉందన్నారు. కావలి రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని వెంగళరావునగర్‌లో వీరు ప్రత్యేక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు ప్రకటనలో తెలిపారు. నిందితులు ఎంతటివారైనా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామోదరరావు, నరసయ్య హెచ్చరించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి నాని

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గ ఎర్ర వారి పాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ చంగాడవాండ్ల పల్లికి చెందిన విజయ్ కి ఇటీవల వివాహం జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించిన చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు మరియు చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని.

# ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి

- ఆర్డీవో రవిశంకర్ రెడ్డి

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఆయన ఓటర్ల జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయడానికి రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఓటర్ల తొలగింపులు, చేర్పులు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా ఒక పోలింగ్ బూతులో రెండు శాతానికి మించి ఓట్లు తొలగించినా... అదేవిధంగా నాలుగు శాతానికి మించి ఓటర్లను చేర్చినా తానే స్వయంగా ఆ పోలింగ్ బూతును పరిశీలిస్తానని రవిశంకర్ రెడ్డి చెప్పారు. ఓటరు జాబితా నుంచి ఓటు తొలగించాలంటే తప్పకుండా మరణ ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఓటు మార్పు చేయాలన్నా సంబంధిత ఓటరు నుంచి అంగీకార పత్రం తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీల నేతలు సహకరిస్తే ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయవచ్చని ఆర్డీవో రవిశంకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇక అంతకు మునుపు శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో ఓటర్ల జాబితాకు సంబంధించి సూపర్ వైజర్లతో సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి సూపర్ వైజర్లకు పలు సూచనలు చేశారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇలాంటి వీరిని ఈ ఏడాది డిసెంబరు 9వ తేదీలోగా ఓటర్లుగా చేర్చాలన్నారు. ఇక వచ్చే ఏడాది అంటే 1 ఏప్రిల్ 2024, 1 జూలై 2024 లేదా 1 అక్టోబర్ 2024న ఏదైనా తదుపరి అర్హత తేదీలలో పద్దెనిమిది సంవత్సరాల వయస్సును చేరుకోబోయే అర్హత కలిగిన పౌరుడు ఓటర్ల జాబితాలో అతని లేదా అమె పేరును చేర్చడం కోసం అతని లేదా ఆమె క్లెయిమ్ ను ఫారమ్-6లో, నోటీసు తేదీ నుండి ముందుగానే



దాఖలు చేయవచ్చన్నారు. ఈ ఏడాది నవంబరు 4,5వ తేదీ, డిసెంబరు 2,3వ తేదీలను ప్రత్యేక ప్రచార రోజులుగా ప్రకటించామన్నారు. ఆ రోజుల్లో బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. దరఖాస్తును ఆఫ్ లైన్ ద్వారా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ (ఇ.ఆర్.ఓ) అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (తహశీల్దార్), బూత్ లెవల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ)ల కార్యాలయంలో దరఖాస్తు ఫారం సమర్పించవచ్చన్నారు. దరఖాస్తును ఆన్ లైన్ ద్వారా హెచ్టిటిపిఎస్ : // ఈసీఐ. జి ఓ వి. ఇన్/ఆన్లైన్ ఫారంను సమర్పించవచ్చన్నారు. ఫారం 6 - మొదటిసారిగా ఓటరు జాబితాలో పేరును చేర్చుటకు ఫారం-6 వాడాలన్నారు. ఫారం-6ఏ ద్వారా విదేశాలలో నివసిస్తున్న భారత పౌరులు ఓటరు జాబితాలో వారి పేరు చేర్చుకోవచ్చన్నారు. ఈ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆర్డీవో రవిశంకర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు, తహశీల్దార్లు ద్వారకనాథరెడ్డి, ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నేతలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 29 అక్టోబర్ 2023

# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీని ప్రజలలోకి తీసుకువెళ్లాలి





- క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జిలే ఎన్నికలలో కీలకం
- రాబోయే ఆరు నెలల కాలం ఎంతో అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలి.
- దొంగ ఓట్లు చేర్పులపై నిఘా పెంచాలి : పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజలలోకి పూర్తిగా తీసుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహణపై చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రాపురం, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలతో విడివిడిగా ఆయా ప్రాంతాలలో నాని సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జీలు 2024 ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఆరు నెలల కాలం ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలలో అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయించాలని అదే సమయంలో దొంగ ఓట్ల నమోదు ప్రక్రియ పైన ఓ కన్నుసి ఉంచాలన్నారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న వైసీపీ రాక్షసులు టక్కు టమారా మాయాజాల విద్యలలో ఆరితేరిన వారని, అలాంటి రాక్షసులతో మనం పోరాడుతున్నామన్న విషయం మరిచి పోకూడదన్నారు. సమిష్టిగా పోరాడితే విజయం తథ్యమని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో అతి దారుణమైన రాజకీయ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తరీ తిరిగి మనపైనే కేసులు పెడుతున్నారని గుర్తు చేశారు. ఓటరు జాబితాలు మరియు సవరణలపై గ్రామంలో బూత్ కన్వీనర్ మరియు సెక్షన్ ఇంచార్జులు సంయుక్తంగా సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. మహానాడు సందర్భంగా పార్టీ అధినేత విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను అన్ని వర్గాలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి ఏయే పథకాలు వర్తించనున్నా యో తెలియ చెప్పాలన్నా రు. అధినాయకుడు చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతికి పాల్పడకపోయినా, ఎఫ్ ఐ ఆర్ నందు పేరు నమోదు కాకపోయినా అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించి వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న తీరును ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. వైసిపి వారు ఎలాంటి అనుమానపు పని చేస్తూ ఉండిన తమ దృష్టికి తీసుకొని రావాలని నాని కోరారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల క్లస్టర్, యూనిట్ ,బూత్ ఇన్చార్జీలు, నాయకులు, పాల్గొన్నారు.








## జగనాసురుడికి "కళ్లు తెరిపిద్దాం"

- మరో కార్యక్రమానికి టీడీపీ శ్రీకారం..
- రేపు రాత్రి 7 గంటలకు..నిజం గెలవాలని నినాదం
- కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేయాలని లోకేష్ పిలుపు

**తిరుపతి బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి 50 రోజులు అవుతోంది. ప్రస్తుతం ఆయన రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దీంతో అక్రమంగా కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో ఉంచారని టీడీపీ నేతలు, కార్యకర్తలు వివిధ రూపాల్లో ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించారు. తాజాగా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'అరాచక, చీకటి పాలన సాగిస్తోన్న జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం' అనే కార్యక్రమానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 మధ్యలో కళ్లకు గంతులు కట్టుకుని ఇళ్ల వద్దే చంద్రబాబుకు మద్దతు తెలపాలని, 'నిజం గెలవాలి' అంటూ గట్టిగా నినాదాలు చేయాలని ఆయన కోరారు. అంతేకాదు అలా నిరసన వ్యక్తం చేస్తున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయాలని పిలుపునిచ్చారు. కాగా ఇప్పటివరకూ పలు రూపాల్లో నిరసన తెలిపారు. 'మోత మోగిద్దాం, కాంతితో క్రాంతి, న్యాయానికి సంకెళ్లు, జగనాసుర దహనం' కార్యక్రమాలను నిర్వహించారు.

## వాకాడులో రేపు వై ఏపీ నీడ్స్ జగన్ వర్క్ షాప్



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వాకాడులోని ఏఎంసి కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పై వర్క్ షాప్ మండల జెసిఎస్ కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు అధ్యక్షతన జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదుర మల్లీ రామ్ కుమార్ రెడ్డి విచ్చేయనున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొ నే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంసీనియర్ రాజకీయ నాయకుడు, వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి పర్యవేక్షణలో జరగబోతున్నది.ఈ వర్క్ షాప్ కు మండల నలుమూల నుండి సుమారు 600 మంది పైగా వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు,జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల పార్టీ కార్యవర్గం, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు ఈ వర్క్ షాప్ లో పాల్గొనే అవకాశం ఉంది.



# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం





**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని పలువురు ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు గ్రద్ద గుంట పాఠశాల ఆవరణంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజలు ఏ ఒక్కరు కూడా ఆరో గ్య సమస్యలతో బాధపడకూడదని మన సీఎం తెలియజేస్తున్నారని అందువలనే బ్రహ్మాండమైన ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేదని వారు పేర్కొన్నారు .ఎంపీడీవో రజనీకాంత్, నెమల్లపూడి ప్రసాద్, మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దానియాల్, వైద్యులు ,వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్వో శివ రామసుబ్బయ్య ,వైసిపి నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, జడ్పిటిసి



గుంట మడుగు రవీంద్ర రాజు, కో ఆప్ష న్ సభ్యులు ఖాదర్ బాషా, పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి రేణుక, బల్లి సుధాకర్, ఏక సిరి బాలకృష్ణ, ప్రజలు, గ్రామ వార్డు వాలంటీర్లు , సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 29 అక్టోబర్ 2023

# మహిళల హక్కులు రాజకీయ రంగ ప్రవేశంపై శిక్షణ తరగతులు

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మహిళలకు ఏ విధంగా తమ హక్కులు పొందాలో, మహిళల రాజకీయ రంగ ప్రవేశం పై మహిళా సర్పంచుల విధులు పలు అంశాలపై పట్టణ సమీపంలోని కాసాగార్డన్ విస్తరణ శిక్షణా కేంద్రం వద్ద నిర్వహించిన శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిసాయి. ఈ శిక్షణా తరగతులకు రాయలసీమ జిల్లాల నుండి 30 మంది మహిళా సర్పంచులు పాల్గొన్నారు. ఈతరగతులు ఈనెల 25నుండి 26, 27 తేదీల్లో "షి ఇస్ ఎ చేంజ్ మేకర్" అనే కార్య్రమం ద్వారా మూడు రోజులు శిక్షణ తరగతులను నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ సారధ్యంలో రాష్ట్ర హెచ్ ఆర్ డి ఐ ఆర్ సి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సర్పంచులు 30 మందినీ సెలెక్ట్ చేసి (కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ఫర్ ఉమెన్ సర్పంచ్ ఆఫ్ గ్రామపంచాయతీ) ఆ ట్రైనింగ్ ప్రోగ్రాంలో మహిళలు రాజకీయ ప్రవేశం,మహిళా సాధికారత్వం ,మహిళల హక్కులు సర్పంచ్ యొక్క విధులు బాధ్యతలు, పిల్లల యొక్క ప్రాథ మిక హక్కులు, లింగ సమానత్వం ,పబ్లిక్ రిలేషన్స్, సమాజంలో ప్రస్తుతం జరిగిన న్యాయపరమైన విషయాలు మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు, బడ్జెట్ అంశాలు, ఆత్మవిశ్వాసం మనోధైర్యం ఇలాంటి పలు అంశాలుపైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా చిత్తూరు జిల్లా కార్వేటి నగర్ మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ కరుణశ్రీ మాట్లాడుతూ .మహిళా సాధికారత, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రం చూపించిన చొరవ చాలా సంతోషాన్ని కలిగించిందని, మహిళలకు 33శాతం బిల్లు ఆమోదించడంతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని, మహిళల కు గౌరవం ఉంటే ఆ ప్రాంత సుభిక్షంగా ఉంటుందని, మహిళలు ఆర్థికంగా మృతి చెందుతే కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని ఆనందం వ్యక్తపరిచా




రు.ఈ కార్యక్రమంలో. జెండర్ గాప్ అండ్ పబ్లిక్ పోలసీ సబ్జెక్ట్ మీరా ,జగదీశ్వరి, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ మంజుల, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్వీ యూనివర్సిటీ ప్రభాకరన్, లాయర్ లాస్ సబ్జెక్ట్ ని, పంచాయతీరాజ్ సబ్జెక్ట్ ని వసుధ రెడ్డి, ఏవో ఏ పి హెచ్ ఆర్ డి ఐ శివ శంకర్,సిబ్బంది పాల్గొన్నారు.

# హారన్ కొడితే హత్యా ప్రయత్నం చేస్తారా?





- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర
- వైసీపీ పాలన లో హారన్ లు కొట్టడం డ్రైవర్లకు హానికరంగా మారింది.
- పులివెందుల సంస్కృతి రాష్ట్రం మొత్తం పాకింది.
- కావలి లో బస్సు డ్రైవర్ పై వైసీపీ మూకల పైశాచిక దాడి ఘటన కలిచి వేసింది.
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఖండన

**కావలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగిని లక్ష్యం గా చేసుకుని వైసీపీ మూకలు క్రూరంగా దాడి కి పాల్పడటం బాధాకరం. బస్సు డ్రైవర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. బస్సు ను వెంబడించి అడ్డుకోవడం, తీవ్రంగా కొట్టడమే కాకుండా చంపేస్తాం... ఎవడొస్తాడో చూస్తాం, పాతి పెడతామని డ్రైవర్ ను భయభ్రాంతులకు గురి చేయడం ఫ్యాక్షన్ సంస్కృతి ని తలపిస్తోందని ఆయన అన్నారు. కావలి లో ఇలాంటి ఘటనలు మునుపెన్నడూ చూడలేదు. ప్రశాంతత కు మారు పేరైన కావలి పట్టణంలో బస్సు నడపాలన్నా డ్రైవర్లు వణికే పరిస్థితి ని పాలకులు తెచ్చి పెట్టారని ఆయన ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ పాలన లో ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు సైతం భద్రత లేదు. హారన్ కొట్టిన పాపానికి డ్రైవర్ ను హాస్పిటల్ పాలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఆనవాళ్లు మచ్చుకు కనిపించడం లేవు. పోలీస్ లు విధులు మానేసి నాలుగున్నరేళ్లు పూర్తి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి, పోలీసులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా దాడికి తెగబడిన దుండగుల పై హత్యా ప్రయత్నం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా అన్నాభిషేకం

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం అన్నాభిషేకం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఏకాంతంగా శుద్ధోధక అభిషేకం, ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. ఆ తరువాత ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన చేపట్టి భక్తులకు పంపిణీ చేశారు. శుద్ధి అనంతరం సాయంత్రం సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ తలుపులు మూసి వేసి ఆదివారం ఉదయం 4 గంటలకు ఆలయ తలుపులు తెరుస్తారు. శుద్ధి అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాతలే ..ప్రాణదాతలు : డీఎస్పీ



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరు పేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మర ణ వారోత్సవాలను పురస్కరిం చుకొని శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణం లో జరిగిన ఈ రక్తదాన శిబిరాన్ని డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు, పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్చందంగా వచ్చి రక్తదానం చేస్తున్నారు ఎస్సై బ్రహ్మ నాయుడు తో పాటు పలువురు పోలీసులు కూడా రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు, ఈ కార్యక్రమం లో సిఐ.మధుబాబు,తడ ఎస్సై శ్రీనివాసులు రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.